ప్రజాశక్తి
శుక్రవారం 17 జనవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

తిరుగు ప్రయాణాలు

● బస్టాండ్ కిటకిట ● హైదరాబాద్‌కు ప్రత్యేక సర్వీసులు ● టోల్‌గేట్ వద్ద రద్దీ

ప్రజాశక్తి - విజయవాడ, కంచికచర్ల : విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ కిటకిటలాడుతోంది. సంక్రాంతి పండుగను ముగించుకుని తిరుగు ప్రయాణమైన వారితో బస్టాండ్‌లో రద్దీ నెలకొంది. గురువారం రాత్రి 9 గంటల నుంచి రద్దీ మరింత పెరిగింది. తమ తమ స్వస్థలాల నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు పిఎన్ బస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. దీంతో ప్లాట్‌ఫారాలపై ప్రయాణికుల రద్దీ కనిపించింది. సంక్రాంతిని ముగించుకొని తిరిగి తమ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు తదితర ప్రయాణికులు క్రమంగా పెరుగుతున్నారు. గురువారం రాత్రి 9 గంటల తరువాత హైదరాబాద్, ఇతర నగరాలకు వెళ్లే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని ఆర్‌టిసి డిప్యూటీ సిటిఎం నర్రా శ్రీనివాసరావు ప్రజాశక్తికి తెలిపారు. తిరుగు ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు 80 రిజర్వేషన్ (స్పెషల్)

విజయవాడ బస్టాండ్లో ప్రయాణీకులు

సర్వీసులు, అలాగే అన్ రిజర్వేషన్ సర్వీసులు మరో 25 గురువారం నడిపినట్లు వివరించారు. అలాగే చెన్నైకు నాలుగు, బెంగుళూరుకు మరో మూడు ప్రత్యేక సర్వీసులు నడిపినట్లు డిప్యూటీ సిటిఎం తెలిపారు. విజయవాడ కేంద్రంగా హైదరాబాద్, ఇతర నగరాలకు వెళ్లేవారితో శుక్ర, శనివారం వరకు కూడా రద్దీ అంతగా ఉండక పోవచ్చని, పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఆదివారం పూర్తి స్థాయిలో రద్దీ ఉంటుందని వివరించారు. ప్రయాణికుల రద్దీకనుగుణంగా ప్రత్యేక సర్వీసులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు కోస్తాజిల్లాల నుంచి బుధవారం సాయంత్రమే సొంత కార్లల్లో తిరిగి ప్రయాణం కావటంతో హైదరాబాద్ వైపు వెళ్లే 65వ నెంబరు జాతీయ రహదారి కిక్కిరిసి పోయింది. గురువారం రాత్రి కీసర టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ పెరిగింది. దీంతో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు.

కీసర టోల్‌గేట్ వద్ద వాహనాలు

రైతన్నకు కరెంట్ కష్టాలు !

● రోజులో ఆరు గంటలే సరఫరా ● వ్యవసాయ కనెక్షన్లకు సమయం కుదింపు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

వ్యవసాయ విద్యుత్ మోటర్లకు విద్యుత్ సరఫరా సమయాన్ని ప్రభుత్వం భారీగా కుదించింది. ప్రభుత్వం, ఎపిసిపిడిసిఎల్ అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయకుండానే రోజులో గతంకన్నా రెండున్నర గంటలపాటు సరఫరా సమయాన్ని కుదించింది. దీంతో నిరంతరాయంగా సరఫరా లేకపోవడంతో రైతులకు సమస్యలు ఎదురవుతున్నాయి. అపరాలు, ఇతర ఆరుతడి పంటలకు వ్యవసాయ మోటార్ల ద్వారా బోరునీటిని అందించడానికి రైతన్నలు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. కీలక దశలో నీటి ఎద్దడి పంట దిగుబడులపై ప్రభావం చూపుతోందని రైతులు వాపోతున్నారు. సోలార్, విండ్ పవర్ సరఫరా తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని, త్వరలోనే పరిస్థితి చక్కబడుతుందని ఎపిసిపిడిసిఎల్ అధికారులు చెబుతున్నారు.

ఈ రబీ సీజన్లో దాళ్వా సాగుకు నీరు ఇవ్వలేమని, ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. తాగునీటి అవసరాలకు మాత్రమే కాల్వల ద్వారా నీటిని సరఫరా చేస్తోంది. ఈనేపథ్యంలోనే 97,389 హెక్టార్లలో వివిధ రకాల ఆరుతడి పంటలను రైతులు సాగు చేశారు. ఈ మొత్తంలో కేవలం బోరు మోటార్లను ఆధారంగా చేసుకుని 1765 హెక్టార్లలో దాళ్వా సాగు చేశారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలు సాగు మొదలెట్టి 40 నుంచి 50 రోజులకు చేరడం, ఎండలు స్వల్పంగా పెరగడంతో పంటలకు రైతులు నీటి తడులు అందిస్తున్నారు. కృష్ణాజిల్లాలో 38,179 వ్యవసాయ మోటార్లకు విద్యుత్ కనెక్షన్లున్నాయి. విద్యుత్ మోటార్ల ద్వారా నీటిని అందిస్తున్న రైతులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ కనెక్షన్లకు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తొమ్మిది గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి. అయితే గత నెల రోజులుగా ఒక గంటపాటు సమయాన్ని కుదించి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే సరఫరా చేస్తున్నారు. రెండు రోజుల నుంచి మూడు గంటల వరకు మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతోంది. మరమ్మతులు, ఇతర అసరాల పేరుతో ప్రతిరోజూ ప్రతి లైన్‌ను అరగంట నుంచి గంట వరకు నిలిపివేస్తున్నారు. రోజులో తొమ్మిది గంటల సరఫరా కావాల్సిన విద్యుత్ ఆరున్నర గంటలకు పరిమితమైంది. దీంతో ఇది తమపై ప్రభావం చూపుతోందని రైతులు వాపోతున్నారు.

రైతుల్లో ఆందోళన

తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరుకు చెందిన ఎ.లక్ష్మీశైలజ నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు. సెప్టెంబర్, అక్టోబర్లలో కృష్ణానదికి వరదలు రావడంతో ఆ పంటలు

ముంపునకు గురై నష్టపోయారు. తాజాగా రెండెకరాల్లో మిర్చి, మరో రెండెకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మిరప సాగు పూత, పిందె దశలో ఉంది. మొక్క జొన్నసాగు 50 రోజుల దశకు చేరింది. కంకిపాడు మండలం మద్దూరుకు చెందిన పి.దుర్గారావు ఐదున్నర ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. అయితే విద్యుత్ సరఫరా తగ్గిపోవడంతో సకాలంలో నీటి తడులు అందించలేకపోతున్నామని, తమ పంటల దిగుబడులు తగ్గిపోతాయని ఆ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామానికి చెందిన మల్లిపెద్ది సాంబశివరావు మినుము పంటకు అద్దెకు ట్యూబులు తీసుకుని విద్యుత్ మోటారు ద్వారా నీటిని అందిస్తున్నారు. విద్యుత్ సరఫరా సమయం కుదించడం, మధ్యలో కోతలు పెట్టడంతో నీటి తడి ముందుకు సాగడం లేదు. రోజుకు ఎకరం భూమికి నీటిని అందించడం కష్టంగా మారిందని, ట్యూబుల అద్దెకు, ఇతర నిర్వహణ ఖర్చులు అధికంగా అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇలా జిల్లాలో విద్యుత్ మోటార్లను వినియోగిస్తున్న రైతులు కూడా ఇదే సమస్యలను ఎదుర్కొంటున్నారు.

గన్నవరం టిడిపిలో ముసలం!

ఎంఎల్ఎ యార్లగడ్డపై అధిష్టానానికి లేఖ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలలకే అధికార టిడిపిలో ముసలం బయలుదేరింది. గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తీరుపై టిడిపి స్థానిక నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు అధిష్టానానికి లేఖ రాశారు. కష్టనష్టాలకు ఓర్చి నమ్మకంగా పనిచేసిన సీనియర్ టిడిపి నేతలు, కార్యకర్తలపై ఎంఎల్ఎ యార్లగడ్డ ద్వేషాన్ని ప్రదర్శిస్తూ పక్కన పెట్టారని, వైసిపి నుంచి తనతోపాటు వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఎంఎల్ఎ యార్లగడ్డను దారిలో పెట్టాలని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు నాయుడుకు ఆ పార్టీ సీనియర్ (మిగతా 2లో)

జనసేన నుండి రాజా సస్పెన్షన్

ప్రజాశక్తి - కంకిపాడు : జనసేన పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా (గోపాలకృష్ణ)ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కంకిపాడుకు చెందిన రాజాతోపాటు మరికొందరిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. కంకిపాడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన కోడి పందేల బరికి సంబంధించి జాతీయ రహదారి సర్వీసు రోడ్డును ఆక్రమించి జనసేన జెండాలు, ఫ్లెక్సీలతో వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు చేసినందుకుగాను ఈ చర్య తీసుకున్నట్లు వెల్లడించారు. అంతేగాక ఇదేమని ప్రశ్నించిన వారికి... "మేము రెండు లక్షల రూపాయలు పెట్టి పార్కింగ్ స్థలం పాడుకున్నాము" అని చెబుతూ పార్కింగ్ ఫీజు చెల్లించని వారి వాహనాల్లో గాలి తీసిన సంఘటనపై జనసేన అధిష్టానం స్పందించింది. ఈ కోడి పందేల బరిలో పాల్గొన్న నేతల వివరాలను అధిష్టానం సేకరిస్తోంది. మరి కొంతమందిపై కూడా వేటు పడనున్నట్లు సమాచారం.

19న ఎన్‌డిఆర్ఎఫ్, ఎన్ఐడిఎం ప్రారంభం

● హాజరుకానున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

ప్రజాశక్తి-గన్నవరం : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ (ఎన్ఐడిఎం), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్).... విపత్తులను ఎదుర్కోవడంలో ఎంతో కీలకగా వ్యవహరిస్తాయి. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ప్రతిష్టాత్మకమైన ఎన్ఐడిఎం కేంద్రానికి ప్రత్యేక భవనాలు, ఎన్‌డిఆర్ఎఫ్‌కు ప్రాంగణాలు కృష్ణాజిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎన్ఐడిఎం కేంద్ర భవనాన్ని, ఎన్‌డిఆర్ఎఫ్ పదో బెటాలియన్‌ను ఈనెల 19వ తేదీన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభిస్తారు. సుదీర్ఘ తీరప్రాంతం కలిగిన రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొని, సకాలంలో సహాయ చర్యలు చేపట్టడంలో ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయి. విపత్తుకు సంబంధించి ముందస్తు హెచ్చరికలు ఆధునిక సాంకేతికతతో అందించడంలో క్రియాశీలకంగా వ్యవహరించనున్నాయి.

18 బృందాలతో పదో బెటాలియన్ ఏర్పాటు

ఉమ్మడి రాష్ట్రంలో 2012లో కేంద్రం ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్‌ను మంజూరు చేసింది. అప్పట్లో తాత్కాలికంగా గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్యాంపస్లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. 2017 జనవరి 9న కొండపావులూరులో అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎన్డీఆర్ఎఫ్ శాశ్వత క్యాంపస్‌కు శంకు స్థాపన చేశారు. 50 ఎకరాల్లో ఏర్పాటైన ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ పరిధిలోకి ఏపీతోపాటు తెలంగాణ, కర్ణాటక వస్తాయి. ఇందులో 846 మంది సుశిక్షితులైన సిబ్బంది ఉన్నారు. ఈ బెటాలియన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు 754 ఆపరేషన్లు (మిగతా 2లో)

ప్రారంభించనున్న అమిత్ షా

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈనెల 18వ తేదీన విజయవాడ రానున్నారు. శనివారం రాత్రి ఢిల్లీ నుంచి నేరుగా గన్నవరం విమానాశ్రయానికి వస్తారు. ఆ రోజు రాత్రి ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో భోజనం చేస్తారు. అనంతరం విజయవాడలోని హోటల్లో బస చేస్తారు. 19వ తేదీ ఉదయం కృష్ణాజిల్లా గన్నవరం సమీపంలోని కొండపావులూరులో నిర్మించిన ఎన్ఐడిఎం కేంద్రాన్ని, ఎన్‌డిఆర్ఎఫ్ పదో బెటాలియన్‌ను ఆయన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో అమిత్ షాతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, బండి సంజయ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రసంగిస్తారు.

26న వర్కింగ్ జర్నలిస్ట్స్ సొసైటీ మహాజన సభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ది విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మహాజన సభ ఈనెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుందని సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) ఎస్.వెంకట్రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో సొసైటీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలంలో జరిగే ఈ మహాజన సభకు సభ్యులంతా సకాలంలో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బోణం గణేష్‌కు 'తెలుగుకీర్తి' జాతీయ ప్రతిభా పురస్కారం

21న విజయవాడలో ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సాహిత్యరంగంలో కవి, రచయిత, జర్నలిస్ట్ బోణం గణేష్ చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళావేదిక, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్ (టీఎన్‌ఏ) తెలిపాయి. ఈనెల 21న విజయవాడలో ఈ పురస్కారాన్ని గణేష్‌కు అందజేయనున్నట్లు ఈ సంస్థలు వెల్లడించాయి. కాగా గణేష్ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి తెలుగు భాష సేవారత్న పురస్కారం అందుకున్నారు. ఆయన స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సమీపంలోని రామన్నగూడెం గ్రామం. వత్తిరీత్యా విజయవాడలో నివసిస్తున్నారు. పాత్రికేయుడిగా, ప్రకతి పరిరక్షకుడిగా, సమాజ సేవకుడిగానూ గుర్తింపు తెచ్చుకున్న గణేష్‌కు జాతీయ ప్రతిభా పురస్కారం లభించడం పట్ల పలువురు సాహిత్యకారులు హర్షం వ్యక్తం చేశారు.

పుస్తకాల కొనుగోలు నిధులు విడుదల పట్ల హర్షం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా గత ప్రభుత్వం రచయితలు, కవులు, ప్రచురణకర్తల నుండి పుస్తకాల కొనుగోలు చేసిన బకాయి నిధులను ప్రస్తుత కూటమి ప్రభుత్వం విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ సి.భవానీదేవి, చలపాక ప్రకాష్ ఓ ప్రకటన విడుదల చేశారు.

గాయపడిన మహిళను ఆస్పత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్న మంత్రి కె.పి.సారథి

మానవత్వం చాటుకున్న మంత్రి సారథి

ప్రజాశక్తి - ఏలూరు : జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళను రాష్ట్ర గహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారథి సమీపంలోని ఆస్పత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఏలూరులో గురువారం జరిగిన జిల్లా అభివద్ధి సమీక్షా సమావేశం ముగించుకొని విజయవాడ తిరిగి వస్తుండగా జాతీయ రహదారిపై కలపర్రు టోల్ ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడూరు పాడుకు చెందిన కే.శిరీష తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో జాతీయ రహదారిపై వెళుతున్న మంత్రి ఈ ప్రమాదాన్ని చూసి తన కాన్వాయిని ఆపి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. వెంటనే తన కాన్వాయిలోని మరో వాహనంలో ప్రమాదానికి గురైన శిరీషను సమీపంలోని పిన్నమనేని హాస్పటిల్‌కు తీసుకెళ్లాలని తన సిబ్బందిని ఆదేశించారు. పిన్నమనేని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ఆ మహిళకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ ప్రమాదంలో శిరీష తల్లి కూడా స్వల్పంగా గాయపడ్డారు.

పోలీసులపై దాడి అవాస్తవం : సిఐ

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ శివారు జక్కంపూడిలో జూద శిబిరాలు ఖాళీ చేయించామని కొత్తపేట సీఐ కొండలరావు తెలిపారు. బుధవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జక్కంపూడిలో పోలీసులపై ఎటువంటి దాడి జరగలేదన్నారు. ఎస్ఐ సివిల్ డ్రెస్లో ఉండటం వల్ల అక్కడ ఉన్న ఆకతాయిలు గుర్తుపట్టలేదని తెలిపారు. ప్రస్తుతం జూద శిబిరాన్ని ఖాళీ చేయించామని, ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఐ తెలిపారు. మళ్లీ జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు వలంటీర్ల 'చలో విజయవాడ'

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 17న జరిగే మంత్రివర్గ సమావేశంలో వలంటీర్ల సమస్యపై నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వలంటీర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ వలంటీర్లకు రూ.10 వేల గౌరవ వేతనం ఇచ్చి వారిని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. హనుమాన్ పేట దాసరి భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువులను వదిలితే రూ.10 వేల జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ.10 వేల జరిమానా విధిస్తామని నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ తెలిపారు. రోడ్లపై పశువులను వదిలిపెట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, ప్రమాదాలు సంభవించడంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పొలం డాక్యుమెంట్లు పోయినవి

జన్ను హనుమంతరావు అను నా యొక్క పొలం డాక్యుమెంట్లు పోయినవి. కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, రొయ్యూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ల 57/2, 57/3, 57/4లో 1 ఎకరం 36 సెంట్ల వ్యవసాయ భూమి నాకు కలదు. సదరు భూమి జన్ను హనుమంతరావు అను నా పేరున మరియు చిట్టిబొమ్మ ఆశాలత అను నా భార్యపేరున జాయింట్‌గా రిజిస్ట్రేషన్ అయివున్నది. డాక్యుమెంట్ నెం. 3960/2023 సబ్ రిజిస్ట్రార్, కంకిపాడు కార్యాలయంలో అయివుంది. ఈ డాక్యుమెంట్లు నేను జిరాక్స్ తీయించుకునే నిమిత్తం రొయ్యూరు నుండి కంకిపాడు రోడ్డులో వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినవి. ఎంత వెదికిననూ దొరకలేదు. కావున దొరికిన వారు తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్‌లో గాని, ఈ క్రింది అడ్రస్‌లో గానీ తెలుపగలరు.

ఇట్లు
జన్ను హనుమంతరావు, తండ్రి : రామమూర్తి,
హుడా కాలనీ, డోర్ నెం. సి3-374,
చందానగర్, శేరిలింగంపల్లి మండలం,
రంగారెడ్డిజిల్లా. ఫోన్ : 94406 18233.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 15 of 2024

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd.,
Station Road, Tenali. .... Disputant
AND
Mr. M. Mohan and Others ....Opponents
OPPONENT -1 Mr. Mukkamala Mohan, S/o Bhanu Prabhakar Rao, Transport Business, Flat No 301, Garuda's Crest Apts., ESI Centre, Gunadala, Vijayawada, Krishna Dist.

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.4,18,010.00 for notice of you that you are hereby required to appear before the Deputy Registrar of Chits, Guntur on 11-02-2025 at 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the DeputyRegistrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

BMSD PRASAD,
ADVOCATE,
TENALI

ప్రజల భాగస్వామ్యంతో ప్రమాదాల నివారణ : కలెక్టర్, సిపి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జిల్లా పోలీస్ కమిషనర్ పి. రాజశేఖర్‌బాబు అన్నారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు నెల రోజులపాటు జిల్లాలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్సవాల ప్రచార పోస్టర్లు, కరపత్రాలు, బుక్‌లెట్లు, బ్యానర్లను గురువారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్, సిపి, డిటిసి ఎ.మోహన్ విడుదల చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరాబాబు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రజలలో పూర్తి అవగాహన కల్పించేలా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఎ.మోహన్ మాట్లాడుతూ రోడ్డుభద్రతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, సదస్సులు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, కె. శివరాం గౌడ్, ఉదయ్ శివప్రసాద్, డీవీ. రమణ, ఎన్ఎఎస్ వర్మ, కేడీవి రవికుమార్, బి.శ్రావణి, సత్యన్నారాయణ, రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు, డిప్యూటీ డియంహెచ్ఓ జె. ఇందుమతి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు

IN THE COURT OF THE IVX ADDL. DISTRICT JUDGE CUM FAMILY JUDGE AT VIJAYAWADA
I.A.No. 591/2024,
F.C.O.P.No.865/2019

బిట్వీన్ :
తమ్మిశెట్టి అలివేలు ..పిటీషనర్/రెస్పాండెంట్
మరియు
తమ్మిశెట్టి శ్రీనివాస్ ..రెస్పాండెంట్/పిటీషనర్

ప్రకటన

మా క్లయింట్ అయిన తమ్మిశెట్టి అలివేలు గారు మీకు భార్య అయి వున్నారు. మీరు మా క్లయింట్ యొక్క అడ్రస్ తప్పుగా పేర్కొని మీరు Ex-parte Divorce Decree పొంది యన్నారు. సదరు డిక్రీని సవాలు చేస్తూ మా క్లయింట్ పై కోర్టు నందు Set-aside పిటీషన్ దాఖలా చేసి యున్నారు. కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు కోర్టు నోటీసు పంపగా, సదరు నోటీసు మీరు తిరస్కరించినందు వలన మీకు పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. మీరు ది.10-02-2025న మీరు గానీ, మీ ప్లీడర్ ద్వారా గానీ ఎటువంటి ఆక్షేపణలు ఉన్న కోర్టు వారికి తెలియపరచగలరు. లేనిపక్షములో కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్పు చెప్పగలరు.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 10-02-2025
బిక్కిన మదన్ మోహన్ చౌదరి
ఆర్.వి. రామచంద్రరావు, న్యాయవాదులు
విజయవాడ.
సెల్: 9948666599, 9848143035

మొదటిపేజీ తరువాయి

గన్నవరం టిడిపిలో ముసలం!

నాయకులు, పార్టీ గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు లేఖ రాయడం సంచలనంగా మారింది.

గన్నవరం నుండి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన యార్లగడ్డ వెంకట్రావు తీరుపై జాస్తి రాసిన లేఖలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన యార్లగడ్డ వెంకట్రావు... అప్పట్లో టిడిపి తరపున చీఫ్ ఎలక్షన్ ఏజెంట్‌గా పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన తనపై యార్లగడ్డ కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని, టిడిపికి చెందిన ఏ నాయకునికి, కార్యకర్తకు విలువ లేకుండా చేస్తున్నారని జాస్తి వాపోయారు. టిడిపిలోని గ్రామ, మండల స్థాయి నాయకులను సంప్రదించకుండానే వైసిపి నుంచి వచ్చిన వారి మాటలు విని ప్రభుత్వ ఉద్యోగులు, పంచాయతీ సెక్రటరీలు, విఆర్‌వోలను బదిలీలు చేశారని, ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.20 కోట్లను, మాజీ ఎంఎల్ఎ ప్రతిపాదించిన సిమెంట్ రోడ్లను నిర్మించారని ఆరోపించారు. వైన్‌షాపు టెండర్లు వేయడానికి వెళ్లిన పార్టీ గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలను ఎంఎల్ఎ యార్లగడ్డ అనుచరులు బెదిరించారని, టిడిపి ఉపాధ్యక్షులు ఈశ్వరరావుపై దాడికి పాల్పడ్డారని వివరించారు. బుడమేరు వరద గండ్లు, తెగిపోయిన ఏలూరు కాల్వ గట్లు పూడ్చడానికి గ్రామ స్థాయి నాయకులకు అవకాశం ఇవ్వకుండా మాజీ ఎంఎల్ఎ వంశీ వద్ద పనిచేసిన వారికి వర్కులు ఇచ్చారని, ఈ పనుల్లో ఎటువంటి నాణ్యత లేదని వివరించారు. కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో ఉన్నతోగి అయిన విజయవాడ తూర్పు ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ బంధువుపై, ప్రజల్లో తిరగని కారణంగా ఒకసారి ఎంఎల్ఎగా వెంకట్రావు మిగిలిపోతారని వ్యాఖ్యానించిన టిడిపి నాయకుడుపై తన అనుచరులతో దాడి చేయించారని ఆరోపించారు. కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులపై ఓ పత్రికలో వచ్చిన కథనాలను ఆసరా చేసుకుని వెంకట్రావు దూషణలకు పాల్పడ్డారు. చైర్మన్‌గా ఆయనను తొలగించే ప్రయత్నం చేశారు. బోర్డు సభ్యులంతా తిరగబడడంతో వెంకట్రావు మిన్నకుండి పోయారు. పక్క నియోజకవర్గ ఎంఎల్ఎతో, మచిలీపట్నం ఎంపితో దూరం దూరంగా ఉంటున్నారన్న ప్రచారం కూడా జరుగుతోంది.

19న ఎన్‌డిఆర్ఎఫ్, ఎన్ఐడిఎం ప్రారంభం

చేపట్టింది. లక్ష మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. 123 వైద్య శిబిరాలను నిర్వహించింది. కొండపావులూరులో 11 బందాలు, విశాఖలో 2, హైదరాబాద్లో ఒకటి, కర్ణాటకలో 4 బందాలు పనిచేస్తున్నాయి.

ఢిల్లీ తర్వాత ఎన్ఐడిఎం కేంద్రం ఏపీలోనే

దేశంలో విపత్తు నిర్వహణలో శిక్షణ, పరిశోధనలకు ఢిల్లీలో ఎన్ఐడిఎం ఏర్పాటైంది. 2014లోని ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చిన అప్పటి కేంద్ర ప్రభుత్వం దానిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. దీంతో ఢిల్లీ తర్వాత రెండో కేంద్రం మన రాష్ట్రంలోనే ఏర్పాటైనట్లయింది. కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్‌కు ఎదురుగా 10 ఎకరాల స్థలం ఎన్ఐడిఎం కోసం కేటాయించారు. 2018 మేలో నాటి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు దీని పనులకు శంకుస్థాపన చేశారు. ఇది రూ.36.43 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకుంది. ఇక్కడి నుంచే దక్షిణాది రాష్ట్రాలకు సేవలు అందిస్తారు. యంత్రాంగాలను అన్ని విధాలా సన్నద్ధం చేసి ప్రకతి వైపరీత్యాలను ఎదుర్కొనేలా చూడడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత.

IN THE COURT OF THE IVX ADDL. DISTRICT JUDGE CUM FAMILY JUDGE AT VIJAYAWADA
I.A.No. 590/2024,
F.C.O.P.No.865/2019

బిట్వీన్ :
తమ్మిశెట్టి అలివేలు ..పిటీషనర్/రెస్పాండెంట్
మరియు
తమ్మిశెట్టి శ్రీనివాస్ ..రెస్పాండెంట్/పిటీషనర్

ప్రకటన

మా క్లయింట్ అయిన తమ్మిశెట్టి అలివేలు గారు మీకు భార్య అయి వున్నారు. మీరు మా క్లయింట్ యొక్క అడ్రస్ తప్పుగా పేర్కొని మీరు Ex-parte Divorce Decree పొంది యన్నారు. సదరు డిక్రీని సవాలు చేస్తూ మా క్లయింట్ పై కోర్టు నందు Set-aside పిటీషన్ దాఖలా చేసి యున్నారు. కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు కోర్టు నోటీసు పంపగా, సదరు నోటీసు మీరు తిరస్కరించినందు వలన మీకు పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది. మీరు ది.10-02-2025న మీరు గానీ, మీ ప్లీడర్ ద్వారా గానీ ఎటువంటి ఆక్షేపణలు ఉన్న కోర్టు వారికి తెలియపరచగలరు. లేనిపక్షములో కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్పు చెప్పగలరు.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
వాయిదా తేది: 10-02-2025
బిక్కిన మదన్ మోహన్ చౌదరి
ఆర్.వి. రామచంద్రరావు, న్యాయవాదులు
విజయవాడ.
సెల్: 9948666599, 9848143035

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 90 of 2023

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd.,
Station Road, Tenali ..... Disputant
and
Mr. A. Venkaiah and Others ....Opponents
OPPONENT -1 Mr. Avulapati Venkaiah, S/o Krishnaiah, Prop: M/s Kanaka Durga Agencies, Road No. 1, D No. 48-17-2, Nagarjuna Nagar, Vijayawada-1. Krishna Dist,
OPPONENT - 3 Mr. Vardhineni Bhaskar, S/o Mastanaiah, Margadarsi Agent, D No. 52-1-6/2A, Backside Park, Veternity Colony, Vijayawada-1. Krishna Dist,

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.1,87,465.00 for notice of you that you are hereby required to appear before the Deputy Registrar of Chits, Guntur on 28-01-2025 at 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matte will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)

BMSD PRASAD,
ADVOCATE,
TENALI

బందరు పోర్టు పనులు వేగవంతం చేయాలి

• రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

కలెక్టర్, జెసిలతో చర్చిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ అభివద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.మంత్రి గురువారం ఆర్ అండ్ బి అతిథి గహంలో మచిలీపట్నం నియోజక వర్గంలో ఇప్పటికే చేపట్టిన, చేపట్టబోవు అభివద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మలతో సమీక్షించారు.త్వరలో బందర్ పోర్టు రానున్నందున ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివద్ధి చెందే అవకాశం ఉన్నందున, ఇప్పటినుండే ఈ ప్రాంతంలో రానున్న పరిశ్రమలు, వాటి వల్ల లభించే ఉపాధి తదితర అంశాలపై దష్టి సారించి అందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి చర్యలు తీసు కోవాలన్నారు. గిలకలదిండి ప్రాంతంలో ఎమ్మెస్ ఎంఇ పార్క్ అభివద్ధి చేస్తే బాగుం టుందని, అందుకు గల అవకాశాలు పరిశీలించాలన్నారు. ఇందుకోసం అవస రమైన మాస్టర్ ప్లాన్ రూపొందించుటకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఇందులో అన్ని వర్గాల్లో చేతి వత్తుల వారి జీవనోపాదులు పెంపొందించుటకు అవసరమైన శిక్షణ, యూనిట్ల స్థాపన వంటి కార్యకలాపాలు చేపట్టలన్నారు. బందరు పోర్టు రానున్న నేపథ్యంలో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోకుండా, వారికి క్లస్టర్ అభివద్ధి చేసి పడవల తయారీ యూనిట్లు ఏర్పాటు, శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా వారి జీవనోపాధికి ఎలాంటి ఆటంకం కలక్కుండా చూడవచ్చు అన్నారు.మంగినపూడి బీచ్ పర్యాటక ప్రాంతం అభివద్ధి పరిచేందుకు, తాగునీటి అవసరాల కోసం డి- సాలినేషన్ ప్లాంట్ ఏర్పాటు, వాష్రుమ్స్ వంటి కనీస సదుపాయాలు కల్పించుటకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అభివద్ధికి చర్యలు తీసుకోవాలని శానిటేషన్ మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని తెలుపగా, నగరంలో 10 వార్డులకు ఒక్కొక్క జిల్లా అధికారిని శానిటేషన్ పర్యవేక్షణకై ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో బందరు ఆర్డిఓ కే స్వాతి, రెవిన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

కూరాడ ఎంపిటిసి సభ్యుడు మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలం లోని కూరాడ గ్రామ ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండదాసు ప్రభాకర రావు గురువారం అనారోగ్యంతో ఆయన స్వగృహంలో మృతి చెందారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం ఉదయం 10 గంటలకు కూరాడ గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు, అభిమానులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు సాయిబాబు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : ఒడిస్సా రాష్ట్రంలోని పూరి నగరంలో జరగనున్న సీనియర్ పురుషుల జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు గోగులమూడి సాయిబాబు ఎంపిక అయ్యారని కష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. గన్నవరంలో చిన్న అవుటుపల్లి కి చెందిన సాయిబాబు చిన్నతనం నుండి క్రీడలపై మక్కువతో ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొన్నారు. ఇటీవల కర్నూలు జిల్లాలో జరిగిన ఏడవ రాష్ట్రస్థాయి పురుషుల షూటింగ్ బాల్ పోటీలలో కష్ణాజిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి షఉటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన ట్లు చెప్పారు. ఈ పోటీలు ఒరిస్సా రాష్ట్రంలో జనవరి 17, 18, 19 మూడు రోజులు పాటు ఎంతో ఘనంగా జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబాను కష్ణాజిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సభ్యులు, జిల్లాలోని ప్రముఖ క్రీడాకారులు క్రీడా సంఘ నాయకులు ఎంతగానో అభినందించారు.

ప్రమాదకరంగా రోడ్డు

ప్రజాశక్తి మోపిదేవి : నిత్యం ప్రజలు రాకపోకలు సాగించి వ్యవసాయ పంట ఉత్పత్తులు చేరవేసుకునే రహదారి మార్జిన్ కోతకు గురికావడంతో ప్రయాణికులను భయాందోళనలు చెందుతున్నారు. చిరువోలు నుంచి ఉత్తర చిరువోలు లంక గ్రామానికి వెళ్లే పాత కరకట్టపై వేసిన తారు రోడ్డుకు ఇరువైపులా చెరువులు ఉన్న చోట రహదారి కోతకు గురై ప్రమాదకర స్థితికి చేరింది. పంచాయతీ పాలకవర్గం ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు అంచులను మెరక చేయించాలని టేకుపల్లి ఉత్తర చిరువోలులంక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదభరితంగా ఉన్న రోడ్డు

వృద్ధులకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి - గుడివాడ : శ్రీకష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాంతి వధ్ధాశ్రమంలోని వద్ధులకు చీరలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కలవలపల్లికు చెందిన ప్రముఖ యాదవ సంఘం నాయకులు తాతా చంద్రశేఖర్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో హరికుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా తాతా సాయి మురళి కష్ణ యాదవ్ శ్రీ కష్ణ యాదవ సేవా సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం నాయకులు జాజుల మునీంద్ర, యాదవ సంఘం నాయకులు మాకుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004 నుండి 2006 వరకు ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వది నాన్ని పురస్కరించుకొని దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో గెట్ టుగెదర్ మా గురువుగారితో కలిసి జ్ఞాపకాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ వారి అప్పటి గురువులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికష్ణ, షణ్ముఖరావు, రాజ్ కుమార్ ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మన కోసం మనం ట్రస్ట్‌కు విరాళాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లికి చెందిన హైదరాబాద్ నివాసులైన అన్నవరపు రామమోహనరావు మనకోసం మనం ట్రస్ట్‌కు సంక్రాంతి కానుక యాభై వేల రూపాయలను ఆన్లైన్లో బదిలీ చేశారు. విశ్రాంత పోలీస్ ఉన్నతోద్యోగి బత్తిని శ్రీనివాస్ దివంగత ఉమాదేవి జ్ఞాపకార్థం ఐదు వేల రూపాయలు విరాళాన్ని ట్రస్ట్ కు బదిలీ చేశారు. ఉభయ దాతలకు స్వచ్ఛ సుందర ఉద్యమం తరపున స్వచ్ఛ సుందర చల్లపల్లి నిర్మాత డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ దంపతులు, కార్యకర్తలు ధన్యవాదలు తెలిపారు.

ఆధార్ సమస్య పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం, శ్రీకాకుళం గ్రామంలో యానాది మహానాడు సంఘం ఆద్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆధార్, నివేశన స్థలాలు, రేషన్ కార్డులు పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా యానాది మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా విజయబాబు మాట్లాడుతూ ఆధార్ కార్డ లేకపోతే ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటి రాదని రాష్ట్రంలో యానాదులకు ప్రధాన సమస్య ఆధార్ అని అన్నారు. దానపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మాట్లాడి ఆధార్ కార్డులు మండల తహశీల్దార్ ఆద్వర్యంలో జరిగే విధంగా చేస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం లో 20 మందికి ఆధార్ కార్డులు లేవని తెలుసుకొని కష్ణాజిల్లా గిరిజన శాఖ ఆధికారితో ఫోన్ చేసి మాట్లాడి వచ్చే వారంలో వీరందరికీ తహశీల్దార్ కార్యాలయంలో ఆధార్ కార్డులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, సంజీవమ్మ ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన డ్రైనేజీ వ్యవస్థకు కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : వ్యవసాయ భూములకు మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ కల్పించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కషి చేస్తున్నారని బిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మోదుమూడి పరిధిలోగల డ్రైన్ లపై వచ్చే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా చేపట్టవలసిన పనులను గుర్తించేందుకు డ్రైనేజీలను పరిశీలించారు. సాగునీటి సంఘం పరిధిలోని పొలిమేరకోడు డ్రైన్ మాచవరం డ్రైనేజీల పూడికతీత పనులు చేపట్టాలని గుర్తించారు. ఈ డ్రైనేజీలపై ఆవశ్యకత ఉన్న ప్రదేశాలలో కల్వవర్టుల నిర్మాణం చేపట్టాలని గుర్తించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ ఏఈ అబ్దుల్ కలాం, బచ్చు మల్లితోట చక్రధర్, బచ్చు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రైనేజీలను పరిశీలిస్తున్న డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్

నందిగామలో మంచినీటి ఎద్దడి..!

అనధికార వాటర్‌ప్లాంట్

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మున్సిపాలిటీలో అధికారులు ఉన్నారా...? మున్సిపల్ మంచినీరు సక్రమంగా అందకపోవడంతో ప్రజల ఆరోగ్యాన్ని అనధికారిక మినరల్ వాటర్ ప్లాంట్‌లు దెబ్బతీస్తున్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. ప్రజలకు అనారోగ్యాన్ని మినరల్ వాటర్ రూపంలో డబ్బులకు అమ్ముతూ నిర్వాహకులు మాత్రం అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో పాల్పోక ప్రజలు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటారా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. నందిగామ మున్సిపాలిటీలో అక్రమ మినరల్ వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకునే అధికారులు ఉన్నారా? అనే స్థాయిలో ప్రజలు ఆలోచిస్తున్నారు అంటే అర్థం చేసుకోవచ్చు నందిగామ మున్సిపాలిటీ పరిస్థితి. ప్రధానంగా మంచినీటి సమస్యతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. నందిగామ మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్యాలను, మినరల్ వాటర్ ప్లాంట్ల రూపంలో ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలను హరించి వేస్తున్నాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. కనీస అర్హతా ప్రమాణాలను పాటించని వాటర్ ప్లాంట్ లు నందిగామ మున్సిపాలిటీలో 20కుపైగా ఉండగా, వీటిని పరిశీలించవలసిన అధికారులు కానీ చర్యలు తీసుకోవలసిన అధికారులు కానీ ఎవ్వరూ అటువైపు కూడా చూసిన పాపాన పోవటం లేదు. ప్రజలు 20 రూపాయల నుండి 30 రూపాయలు పెట్టి మంచి నీటి రూపంలో అనారోగ్యాన్ని కొనుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు ఈ విషయంపై ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా తెలియక స్థానిక ప్రజలు సతమతమవుతున్నారు. అనధికారికంగా నడుస్తున్న కనీస అర్హతలను లేని మినరల్ వాటర్ ప్లాంట్ లను పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. వాటర్ ను శుద్ధిచేసే క్రమంలో వాడవలసిన పద్ధతులు పూర్తిగా తెలియని వారు నిర్వహిస్తూ ఉండటం వలన, కొన్నిచోట్ల మంచినీటిలో కెమికల్ శాతం అధికమై కొన్నిచోట్ల, తక్కువై కొన్నిచోట్ల అనారోగ్యం బారిన ప్రజలు పడుతుంటే, మినరల్ వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మాత్రం ప్రజలను దోచుకుంటూ ప్రజలకు మాత్రం అనారోగ్యాన్ని అంటగడుతున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అనధికార వాటర్ ప్లాంట్ల భరతం పడతారా! లేదా! అంటూ ప్రశ్నిస్తున్నారు నందిగామ మున్సిపాలిటీ ప్రజలు. ఈ వాటర్ ప్లాంట్లపై నందిగామ మున్సిపాలిటీ, భూగర్భ శాఖ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

బహుమతి అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ముగిసిన ఆటల పోటీలు

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆటలు పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి యేసు మమత, రెండో బహుమతి ఎస్తేరు రాణి, మూడో బహుమతి కర్నాటి మమత, కబడ్డీ మొదటి బహుమతి మగాం గోపి, రెండవ బహుమతి యేసు శ్రీకాంత్ సాధించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు టి.నిర్మల, ఎం.విజయలక్ష్మి, టి.రజిత, కే.లక్ష్మి, ఎం.చంద్రశేఖర్ టి.రమేష్, కే కొండయ్య, ఎ.మల్లికార్జున, యాదగిరి, పుల్లయ్య, కోటేశ్వరరావు, నాగరాజు, రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సదుపాయాలు కల్పించాలని వినతి

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు 17వ వార్డు పరిధిలోని సాయి రాఘవ ఎస్టేట్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని



కోరుతూ సామాజిక కార్యకర్త ఎం.రాంప్రదీప్ రెవెన్యూ డివిజనల్ అధికారిణి కె.మాధురికి గురువారం వినతపత్రం అందజేశారు కాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణం, రక్షిత మంచినీరు సరఫరాతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నా రు. విద్యార్థులకు ఆపార్ కార్డుల నిమిత్తం జనన ధ్రువీకరణ పత్రాలు అవసరమైనందున డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ కూడా త్వరితగతిన జారీ చేయాలని కోరారు. అనంతరం తాను రచించిన పైడి మర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్ర 'ప్రతిజ్ఞ సందేశం' పుస్తకాన్ని ఆర్డీవోకు బహూకరించారు.

పూర్వ విద్యార్థుల సందడి

ప్రజాశక్తి-వీరులపాడు: 2005లో జిల్లా పరిషత్తు పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఒక చోట కలవడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఉద్యోగాలు వ్యాపారాలు రిత్యా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన వీరు చిన్ననాటి మిత్రులను చూసి భావోద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని సెల్ఫీలు, ఫోటోలు దిగారు. ఒకరినొకరు అడ్రస్ లు తీసుకొని , చేస్తున్న పని, కుటుంబ సభ్యుల వివరాలు, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆనాడు తరగతి గదులు చేసిన అల్లరి, చిలిపి పనులను గుర్తుకు తెచ్చుకొని కులాసాగా గడిపారు. అనంతరం నత్య ప్రదర్శన చేశారు. ఆనాటి కాలంలో విద్య బుద్ధులను నేర్పిన ఉపాధ్యాయులకు ప్రతి విద్యార్థి పాదాభివందనం చేసి వారిని దశ్యాలవులతో ఘనంగా సత్కరించారు. ఆనాటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు సహభంక్తి భోజనం చేశారు. అనంతరం జుజ్జూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నందు 2005 వ సంవత్సర పూర్వ విద్యార్థులు కషితో పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉపయోగపడే రూ.1.30 లక్షలతో సైకిల్ స్టాండ్ నిర్మించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రాయల కోటేశ్వర రావు కొమ్మూరి శేషు, యరమాల నాగిరెడ్డి, భాను నాయక్, షేక్ ఖాదర్ బాబా పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు పెన్షన్లు మంజూరు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బోయి సత్యబాబు

ప్రజాశక్తి-భవానీపురం: నగరంలో అర్హులకు పెన్షన్లు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో పెన్షన్లు తొలగించడం అన్యాయమన్నారు. పెన్షన్ల సమస్య పరిష్కారానికి జరిగే పోరాటాల్లో అందరూ కలిసి రావాలన్నారు. ఈ సమావేశంలో పెన్షన్‌దారుల సంఘం నగర నాయకులు సిహెచ్ దుర్గారావు, ఎం అనంతకుమార్, పద్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం సబ్ ట్రెజరీ పరిధిలో ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని పలువురు పిఆర్టియు నాయకులు విజ్ఞప్తి చేశారు. పిఆర్‌టియు రూపొందించిన నూతన సంవత్సర కేలండర్, డైరీని గురువారం మైలవరం సబ్ ట్రెజరీ అధికారిని కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ పుల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు, మైలవరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి గోపాల్, ఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మైలవరం

మైలవరం ఆదాపురంకు చెందిన పెండెం నరసింహరాజు రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. విషయం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ గురువారం మతుని బంధువులను పరామర్శించి రూ.5 వేలను అందజేశారు. ఈ సందర్భంగా లితీష్ మాట్లాడుతూ నరసింహ రాజు కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూరు బాలకృష్ణ, వెంకయ్య, బాబురావు, వెంకటరావు, కొండ, బొడ్డు విజయ్, దత్తు పాల్గొన్నారు.

డయాగ్నోస్టిక్స్ రంగంలో అగ్రగామి 'న్యూబెర్గ్'

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ప్రముఖ డయాగ్నోస్టిక్స్ సంస్థ న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న, అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ డయాగ్నస్టిక్స్ ప్లేయర్‌గా, టాప్ నాలుగు అతిపెద్ద డయాగ్నస్టిక్స్ ప్రొవైడర్‌లలో ఒకటిగా నిలిచిందని ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ జీఎస్‌కే వేలు తెలిపారు. సూర్యారావుపేటలోని డయాగ్నొస్టిక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ కోటక్ ఆల్ట్ నుండి భారతీయ డయాగ్నోస్టిక్స్ విభాగంలో అతిపెద్ద ప్రైమరీ ఫండ్-రైజ్‌లో రూ.940 కోట్లను పొందిందన్నారు. 250 నగరాల్లో పది వేల టచ్ పాయింట్లు మరియు 250కి పైగా ల్యాబ్‌లతో విస్తరించి ఉన్న విస్తృతమైన నెట్‌వర్క్‌తో, కంపెనీ ఆరోగ్య సంరక్షణ ల్యాండ్‌స్కేప్‌ను మార్చే మార్గంలో ఉందన్నారు. ఇది క్లినికల్ పాథాలజిస్ట్‌లు, ఆంకోపాథాలజిస్టులు, బయోకెమిస్ట్‌లు, జన్యు శాస్త్రవేత్తలు ఇతర ధ్రువీకరించబడిన ల్యాబ్ నిపుణులతో కూడిన అత్యంత నైపుణ్యం కలిగిన బృందాన్ని కలిగి ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ డయాగ్నస్టిక్స్ రంగాలలో సంస్థ సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి, విస్తరించడానికి సహాయం చేస్తుందన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని ఆంజనేయపురం గ్రామపంచాయతీలో గురువారం వీధి దీపాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఆయా కాలనీలో విద్యుద్దీకరణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మామిడి కుటుంబరావు ఎల్ ఇ డీ బల్బ్ లను ఏర్పాటు చేశారు. వార్డు సభ్యులు రాంబాబు, నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర పాల్గొన్నారు.

ప్రమాద రహిత ప్రయాణం చేయండి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రతి ఒక్కరు ప్రమాద రహిత ప్రయాణం చేయాలని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఎం.వి నారాయణరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాంతీయ రవాణా శాఖ యూనిట్ కార్యాలయం వద్ద భద్రత మాసోత్సవాలను వివిధ శాఖల అధికారులతో కలసి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎంవి నారాయణరాజు, ఎక్సైజ్ సీఐ గురవయ్య, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, జగ్గయ్యపేట ఎస్సై రాజు, చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిఈ పరశురాముడు, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ హరీష్ లతో కలసి ఎం వి ఐ ఇన్స్పెక్టర్ రాజు బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జనవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పోలీస్, వైద్య, ఆర్ అండ్ బి, వాహన డీలర్లు , విద్యా శాఖ, నేషనల్ హైవే అథారిటీ తదితర శాఖల సమన్వయంతో సమావేశాలు ర్యాలీలు సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ యం వి అలామ్, సిహెచ్ శరత్ చంద్ర తదితర అధికారులు, పలువురు వాహనదారులు పాల్గొన్నారు. అనంతరం జగ్గయ్యపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

నందిగామ: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాద రహిత ప్రయాణం చేయాలని నందిగామ ఆర్‌టిఓ యం.పద్మావతి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం వద్ద రోడ్డు భద్రత మాసోత్సవాలను వివిధ శాఖల అధికారులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎంవి నారాయణరాజు, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె జయ చంద్ర , ఆర్ అండ్ బి ఏ ఈ కిశోర్ , ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ , ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ బాబురావు, నేషనల్ హైవే మేనేజర్ శ్రీనివాస రావు, పరిపాలన అధికారి బి ఎస్ కె ప్రభాకర లింగం , సీనియర్ అసిస్టెంట్ పి. శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

దత్తాత్రేయతో మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సభ్యులు

హర్యానా గవర్నర్ ను కలిసిన బుద్ధప్రసాద్ కుటుంబసభ్యులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను చండీగర్ రాజ్ భవన్ లో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తమ కుటుంబ సమేతంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ దివిసీమ ఉప్పెన సమయంలో పనిచేసిన వారందరినీ గుర్తుచేసుకొని పేరుపేరునా వారి గురించి అడిగారు. నాటి ఉప్పెనలో మండలి వెంకటకష్ణారావు చేసిన సేవ చారిత్రాత్మకమని దత్తాత్రేయ అన్నట్లు బుద్ధ ప్రసాద్ చెప్పారు. కష్ణారావు ప్రభావతి దంపతులు తన పట్ల చూపిన ప్రేమాభిమానాలు మరువ లేనివి అన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా తెలుగు భాషాభివద్ధికి కష్ణారావు చేసిన కషిని బుద్ధ ప్రసాద్ కొనసాగించడం ఆనందాన్ని కలిగిస్తున్నట్లు చెప్పారన్నారు. తన ఆత్మ కథలో ఉప్పెన స్మృతులను రాస్తున్నట్లు దత్తాత్రేయ తెలిపారని బుద్ధ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులను దత్తాత్రేయ ఆత్మీయంగా సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ సతీమణి మండలి విజయలక్ష్మి, కుమార్తె శీలం కష్ణ ప్రభ, తనయుడు కోడలు మండలి వెంకట్రావు, సాయి సుప్రియ దంపతులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : యుటిఎఫ్ కంకిపాడు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఇన్‌కమ్ టాక్స్ స్టేట్మెంట్లు, ఫామ్ 16లు వేసి ఇచ్చే క్యాంపును మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుచ్చయ్య బాబు, శ్రీనివాస రావులు గురువారం ప్రారంభించారు. ఇప్పటివరకు దాదాపు 45 మందికి ఇన్కమ్ టాక్స్ స్టేట్మెంట్‌లు వేసి ఇచ్చామని, అందరికి ఉచితంగా ప్రతీ సంవత్సరం మాదిరిగానే మూడేసి కాపీల సెట్లు యుటిఎఫ్ కంకిపాడు మండలశాఖ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉపాధ్యాయులకు సేవలు అందించటంలో యుటిఎఫ్ ఎప్పుడు ముందు ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

అంతర్జాతీయ హోదా దక్కినా

దశ మారని గన్నవరం విమానాశ్రయం

ప్రజాశక్తి-గన్నవరం : అంతర్జాతీయ హెూదా దక్కినప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో విమానాలు నడవడం లేదు. దేశంలోనే ఓ వెలుగు వెలిగిన గన్నవరం విమానాశ్రయం... కొంతకాలంగా డీలా పడింది. ఇక్కడ నుంచి దుబాయి, సింగపూర్, కాశీ, ముంబయిలకు విమానాలను గతంలో నడిపారు. ఇప్పుడు విజయవాడ - హైదరాబాద్ సర్వీసులు కొంత పడిపోయాయి. విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ సర్వీసులను నడిపే విషయంపై ఎంపీలు బాలసౌరి, కేశినేని చిన్ని దష్టి పెట్టారు. రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనులు కూడా సరైన పర్యవేక్షణ లేక నత్తనడకన సాగుతున్నాయి. 2022 చివరికి భవనం పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. రూ.450 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం కేటాయించగా... ఇప్పటి వరకు 60 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి. ఆగస్టు నాటికి పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయాలని ఇటీవల జరిగిన విమానాశ్రయ సమీక్ష సమావేశంలో తీర్మానించారు.

గన్నవరం విమానాశ్రయం నుంచి గతంలో ప్రతి అరగంటకు ఒక విమానం చొప్పున దేశంలోని తొమ్మిది నగరాలకు రాకపోకలు సాగించేవి. ఢిల్లీ, ముంబయి, చెన్నయ్, బెంగళూరు, వారణాశి, హైదరాబాద్ విశాఖ, తిరుపతి, కడపకు ప్రతిరోజూ వెళ్లే సర్వీసులు కూడా ఇప్పుడు నడవడం లేదు. ముంబయి, వారణాశి లాంటి నగరాలకు పూర్తిగా ఆపేశారు. ఢిల్లీకి ఉదయం ఒకటి, రాత్రికి ఒకటి మాత్రమే నడుపుతున్నారు. విదేశాలకు విమానాలను నడపటం మున్నాళ్ల ముచ్చటగానే మారిపోయింది. అంతర్జాతీయ హెూదా ఇచ్చినా మస్కట్ కు వెళ్లే సర్వీసు మాత్రమే అందుబాటులో ఉంది. ఇప్పుడు తాజాగా దుబాయ్ సర్వీసు కూడా చేరటంతో మరిన్ని సర్వీసులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. గన్నవరం విమానాశ్రయం ప్రధానంగా ఐదు జిల్లాల వారికి అందుబాటులో ఉంది. ఇక్కడ నుంచి విదేశాలకు కూడా వెళ్లే ప్రయాణికులు, అక్కడ నివసించే వారి సంఖ్య కూడా అధికంగా ఉంది. వీరంతా విదేశాలకు వెళ్లాలంటే హైదరాబాద్‌కుగానీ చెన్నయ్‌కి గానీ వెళ్లాల్సి వస్తోంది. బెజవాడ నుంచే నేరుగా విమానాలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

రోడ్డు భద్రతపై పోస్టర్ విడుదల

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ డి. కే. బాలాజీ, ఆదేశించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని రోడ్డు భద్రత అవగాహన పోస్టర్స్, కరపత్రాలు జిల్లా కలెక్టర్ రవాణా, పోలీస్ అధికారులతో కలసి తన ఛాంబర్ లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్ర మంలో రవాణా శాఖ కమీషనర్(ఎఫ్ఏసి) బి.ఎస్ ఎస్ నాయక్, ఏవి శివకుమార్, సిఐ ట్రాఫిక్ ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాస్, గుడివాడ ఆర్‌టిఓ టివిఎన్ సుబ్బారావు, రవాణా శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ శివారు బందులాయ చెరువు గ్రామానికి చెందిన పరుచూరి రామస్వామి రాధా రుక్మిణి వంశస్తుల ఆత్మీయ సమ్మేళనం ఆ గ్రామంలో 275 మందితో నిర్వహించారు. వారి వంశస్థులు అవనిగడ్డ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు పరుచూరి సోమేశ్వరరావు తనయులు న్యాయవాది పరుచూరి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామస్వామి రాధా రుక్మిణిలకు ఎనిమిది మంది మగసంతానం, ఇరువురు మహిళలు ఉన్నారు. వీరికి మొత్తం 80 మంది సంతానం కాగా ఆ 80 మందికి పుట్టిన వారు వారి పిల్లలు మనవాళ్లు ముని మనవాళ్లు మొత్తం కలిపి 275 మంది వంశస్థులుగా ఉన్నారు. వీరిలో ఆడపిల్లల సంతానమైన మాజీ మంత్రి కీర్తిశేషులు సింహాద్రి సత్యనారాయణ రావు తనయుడు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు కూడా ఈ వంశంలో వారే. అదేవిధంగా మరో మహిళకు సంబంధించిన మనవడైన మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకులు అంబటి రాంబాబు కూడా ఈ వంశంలో ఆడపిల్లలకు సంబంధించిన సంతానంగా ఉన్నారు. మీరు కూడా ఈ కార్యక్రమానికి హాజరై వారి వంశస్థులు సమాజానికి దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ ఆత్మీయ కలయికలు తీపి జ్ఞాపకాలను కలబోసు కుంటూ పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. వీరి వంశంలో అనేకమంది రాజకీయ పదవులు అలంకరించడంతోపాటు వామపక్ష భావాలతో సమాజ మార్పుకు కషి చేసిన వారు ఉన్నారు. అందులో పర్చూరు సోమేశ్వరరావు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి 1981 నుండి 1994 వరకు అవనిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేశారు. అదేవిధంగా పర్చూరు వెంకటనారాయణ జడ్పిటిసిగా పనిచేయగా పరుచూరి బైరాగి స్వాతంత్ర సమరయోధులుగా కూడా ఉన్నారు. అటువంటి వంశస్తులంతా సంక్రాంతి సందర్భంగా ఒకచోట చేరి తమ పూర్వీకుల జ్ఞాపకాలను తలపోసుకుంటూ గ్రామంలో పండుగ వాతావరణం మరింత ఆహ్లాదకరం చేశారు.

ఐ లవ్ యు ఘంటసాల బోర్డు ప్రారంభిస్తున్న దృశ్యం

'ఐ లవ్ యూ ఘంటసాల' ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రముఖ శైవ బౌద్ధ క్షేత్రంగా విరాజుల్లుతున్న ఘంటసాల గ్రామంలో గొర్రెపాటి విద్యా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐ లవ్ ఘంటసాల బోర్డును ఎన్నారై గొర్రెపాటి రంగనాథ బాబు- ఇందిరా దంపతులు గురువారం ప్రారంభించారు. చారిత్రక గ్రామమైన ఘంటసాల శైవ బౌద్ధ పర్యాటక కేంద్రంగా అభివద్ధి చెందాలని, గ్రామాభివద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని రంగనాథ బాబు దంపతులు తెలియజేశారు. ఘంటసాల గ్రామ చిహ్నాలు అయిన గాయక ఘంటసాల వెంకటేశ్వరరావు, గౌతమ బుద్ధుడు, శ్రీ జలదీశ్వర స్వామి భారీ విగ్రహాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఐ లవ్ ఘంటసాల బోర్డు వద్ద ప్రతి ఒక్కరు ఫోటోలు దిగి సోషల్ మీడియాలో పోస్టులు చేయాలని ఎన్నారై వేమూరి రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి రామకష్ణ, కొండపల్లి రామకష్ణ, ఎస్.సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు

రాష్ట్ర హాకీ జట్టుకు ఎంపిక

ప్రజాశక్తి-గూడూరు : ఈ నెల 9 తేదీన గూడూరు మండలం గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన జిల్లా హాకీ జట్టుకు ఎంపికైన వెన్న హేమచంద్ర, కలిశెట్టి తేని నాగేంద్ర వర్మ, చాట్రగడ్డ నాగవనసాయి, యర్రంశెట్టి నాగ చైతన్యలు రాష్ట్ర హాకీ జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి పుష్పలత తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ నెల 17 నుండి 19 వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న వీరిని వ్యాయామ ఉపాధ్యాయురాలు మత్తి అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

వరి సాగు ముమ్మరం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మెట్ట గ్రామాల్లో చెరువుల కింద రెండో పంటగా వరి సాగుకు రైతులు ముమ్మరం చేస్తున్నారు. చెరువుల నీటితో పొలాలను తడిపి ట్రాక్టర్లతో దమ్ము చేస్తున్నారు. ఏడాది మొదటి పంటగా వరి సాగు అనుకూలంగా ఉండడంతో, రెండవసారి కూడా వరిని వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ముస్తాబాద్ పెద్ద చెరువు కింద 100 ఎకరాల్లో దాళ్వా వేస్తున్నారు. పేడ చెరువు కింద కూడా సాగు జరుగుతుంది. సూరంపల్లి, ఏరియాలోను, బోర్ల కింద వరి వేస్తున్నారు.

వీధిలైట్ల ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : పాడైపోయిన వీధిలైట్లు మార్చాలని కోరుతూ బాపులపాడు మండలం బండారు గూడెం సిపిఎం గ్రామ పార్టీ నాయకులు బర్రె లెనిన్ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ గత కొంత కాలంగా గ్రామంలో వీధిలైట్లు లేక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వద్ధులు చీకటి పడితే బయటకు రావడానికి భయపడుతున్నారన్నారు. ఈ పరిస్థితి ని పరిశీలించి తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఆటల పోటీల నిర్వహణ అభినందనీయం : బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ: సింగ్‌నగర్ 61వ డివిజన్ శాంతినగర్ భాస్కర కొట్టు సెంటర్లో సంక్రాంతి ఆటల పోటీల్లోని విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది. పాటలు, డ్యాన్స్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో బహుమతి ప్రదానోత్సవ వేదిక సందడి నెలకొన్నది. డివిజన్‌లోని యువతీయువకులు, చిన్నారులు, పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కెవిపిఎస్ సిటీ కార్యదర్శి చింతల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఆటల పోటీల్లోని విజేతలకు మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చిగురుపాటి బాబూరావు బహుమతులను అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఆటల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, కెవిపిఎస్, ఇతర ప్రజాసంఘాలు ఆట-పాటల ద్వారా యువతీ యువకుల్లో క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు వివిధ డివిజన్లలో సంక్రాంతి నాడు ఆట-పాటలు నిర్వహించడం సంతోషకరమన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా, ప్రజలందరూ ఐక్యంగా మెలిగే విధంగా ముగ్గులు దగ్గర నుంచి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. మరొక వైపున ప్రభుత్వంలోని పెద్దలే దగ్గరుండి కోడిపందాలు, ఇతర జూదాలు నిర్వహిస్తూ వేల కోట్లు చేతులు మారే విధంగా వ్యవహరించడం దారుణమని అన్నారు. వీటిని నియంత్రించాల్సిన ప్రభుత్వం ప్రోత్సహించడం బాధాకరమన్నారు. విచ్చల విడిగా మద్యం ఏరులై పారుతుందని, రాబడే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని దుయ్యబట్టారు. వీటన్నింటికీ భిన్నంగా ప్రజాసంఘాలు సంక్రాంతి నాడు ఆటలు నిర్వహించి, విజేతలను ప్రోత్సహించడానికి పెద్ద ఎత్తున వ్యయప్రయాసాలకోర్చి బహుమతులు అందజేస్తున్నారని అన్నారు. ప్రజాసంఘాల నిర్వహించే వాటికి ప్రజల సహకారం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి రాష్ట్ర నాయకులు కళాధర్, బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర నాయకులు బాలాజీ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీదేవి, స్థానిక పెద్దలు జి చిట్టిబాబు, న్యాయవాది శ్రీనివాస్, రైల్వే శాఖ ఉద్యోగులు పూర్ణ. ఐద్వా నాయకులు చింతల అరుణ. జి మల్లేశ్వరి. డి నాగమ్మ . ఎం శివమ్మ. ఆర్ శివ పార్వతి. దేవి కుమారి విజయ. ఎస్ఎఫ్ఐ స్థానిక స్టూడెంట్స్. డేవిడ్. సాయి సందీప్. సింధు. మేఘన. భవ్య శ్రీ.డివైఎఫ్ఐ నాయకులు జి రాంబాబు, వి .మహేష్. ఏ. సాగర్. బి భార్గవ్. మౌలాలి. ఆటో రంగం నుంచి ఏవీ రెడ్డి. బిల్డింగ్ రంగం నుంచి ఎస్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందు కల్చర్ ఆక్టివిటీ స్టైలిష్ మధు బందం కల్చర్ ప్రోగ్రాం లో పాల్గొని అందరినీ ఉత్సాహ పరిచారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బాబూరావు

ఐఎంజిసితో జిఐసి హౌసింగ్ భాగస్వామ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మొట్టమొదటి తనఖా గ్యారెంటీ సంస్థ అయిన ఇండియా మార్ట్‌గేజ్ గ్యారెంటీ కార్పొరేషన్ (ఐఎంజిసి), వినూత్నమైన తనఖా హామీ ఆధారిత గహ రుణ ఉత్పత్తులను అందించడానికి ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన జిఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (జిఐసిహెచ్ఎఫ్ఎల్)తో భాగస్వామ్యాన్ని చేసుకున్నట్లు సిఎఒ ఆకృతి సింగ్ తెలిపారు. నగరంలోని జి ఐ జి హౌసింగ్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వివరాలను తెలిపారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం, పెరుగుతున్న హౌసింగ్ ఫైనాన్స్ రంగంలో అవకాశాలు, స్థోమతను పెంచడానికి ప్రత్యేకంగా రూపొందించబడినది. అని తెలిపారు ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న గహ రుణ వినియోగదారులకు వినూత్నమైన తనఖా హామీ ఆధారిత గహ రుణ ఉత్పత్తులను పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం అడవి రావులపాడు గ్రామంలో కనుమ రోజు జన సైనికులపై జరిగిన దాడిని జనసేన పార్టీ నాయకులు పూజారి రాజేష్, కామిశెట్టి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. గాయపడిన వారిని నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. గత రెండు రోజులుగా నందిగామ నియోజకవర్గంలో జనసైనికులపై జరుగుతున్న దాడిని తీవ్రంగా ఖండించారు. గత రెండు రోజుల నుండి జన సైనికులపై జరుగుతున్న దాడులను నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి తీవ్రంగా ఖండించారు. దాడుల వెనక ఉన్నవారు ఎవరైనా సరే వారిని విడిచిపెట్టమని తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని తెలిపారు.

మణితేజ మృతిపై దర్యాప్తు చేయాలి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామం లో వైసీపీ యువనేత నల్లాని మణితేజ అనుమానాస్పద మతి చెందారు. మణితేజ మతి విషయం తెలుసుకుని గురువారం నందిగామ మార్చురీకి వైసీపీ నాయకులు చేరుకున్నారు.మణితేజ మతదేహాన్ని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు ,జగ్గయ్యపేట నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జి తన్నీరు నాగేశ్వరరారావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్న, వైసీపీ శ్రేణులు పరిశీలించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు లు మాట్లాడుతూ మణితేజ మతి యాక్సిడెంట్ గా చిత్రీకరించారని, తల పై బలంగా కొట్టినట్లు చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మణితేజ మతి పై మాకు అనేక అనుమానాలున్నాయని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి బర్తడే చేసినందుకు మణితేజను పోలీసులు చాలా ఇబ్బంది పెట్టారని తెలిపారు.ఇప్పుడు కోడిపందాల వద్ద గొడవ తర్వాత మణితేజ చనిపోయాడని, మణితేజ మృతిని హత్య కోణంలోనే దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. నందిగామ నియోజకవర్గం లో ఇష్టానుసారంగా దాడులు చేస్తున్నారని, జై జగన్ అంటే కేసులు పెడుతున్నారని, వైసీపీ ఫ్లెక్సీలను చించి తిరిగి వైసీపీ కార్యకర్తలపై కేసు నమోదు చేస్తున్నారని, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోలీసులను వాడుకుంటూ వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని ఆరోపించారు.

మణితేజ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

వ్యక్తిపై సిఐ దాడి

క్షతగాత్రుడికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: సంక్రాంతి పండుగ సందర్భంగా. మండలంలోని షేర్ మందపేట అడ్డ రోడ్డు వద్ద కోడిపందాల బరివద్ద బుధవారం వివాదం తలెత్తింది. షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన యాదవులు, షేర్ మహమ్మద్ పేట అడ్డ రోడ్డు కు చెందిన ఎస్సీలకు చెందిన ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తింది. మంగళవారం కొంత తోపులాట జరిగింది. ఆ గొడవను మనసులో పెట్టుకొని ఇరు వర్గాల వారు బుధవారం గొడవకు దిగారు. అడ్డరోడ్డులోని హోటల్లో గొడవకు సంబంధించిన వ్యక్తులు ఉన్నారనే సమాచారం తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు వీర కష్ణ అనే వ్యక్తిపై విచక్షణారహితంగా కొట్టారు. వీరకృష్ణకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలో జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పటల్లో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం

విజయవాడ తరలించినట్లు స్థానికులు తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ తీరుపట్ల స్థానికులు ఆందోళన చేయటంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. ఈ విధంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరంగం సష్టించారని ఆయన తీరుపట్ల స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. గురువారం రాత్రి విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, ఆయన సోదరుడు శ్రీరామ్ చినబాబు సంఘటన స్థలం వద్దకు వచ్చి క్షతగాత్రుడను పరామర్శించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను సముదాయించారు.

వైన్‌షాపుల వద్దే చిందులు...

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో పట్టణ ప్రధాన ప్రాంతంలో ఉన్న వైన్ షాప్‌లు బార్ అండ్ రెస్టారెంట్‌లను తలపిస్తున్నాయి. కేవలం వైన్ షాప్‌లు లిక్కర్ సేల్స్ మాత్రమే చేయాలి. లూజ్ అమ్మకాలు చేయకూడదు. అలాగే మంచినీళ్ళు, గ్లాసులు, తినుబండారాలు అమ్మకాలు చేయకూడదు. అలాగే మందుబాబులు వైన్ షాప్ వద్ద తాగేందుకు ఏర్పాట్లు చేయకూడదు

అనేవి ప్రభుత్వ నిబంధనలు. ఈ నిబంధనలకు విరుద్ధంగా పట్టణ పరిధిలోని భారత్ టాకీస్ సెంటర్ లో ఉన్న వైన్‌షాప్‌లు పక్కాగా మందుబాబులకు సిటింగ్ లు ఏర్పాటు చేశారు. దీనికి తోడు మంచినీళ్ళు ప్యాకెట్లు, టచింగ్ వగైరాలు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ షాపు నిర్వాహకులు అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో ఎక్సైజ్ అధికారుల సైతం ఎమీ చేయలేకపోతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సిటింగ్ లు ఎర్పాటు చేసి లిక్కర్ అమ్మకాలు సాగిస్తున్న ఈ వ్యాపారులపై రాష్ట్ర అధికార పార్టీ నేతలకు ఫిర్యాదు చేసేందుకు కొందరు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే నందిగామ పట్టణానికి భారత్ టాకీస్ సెంటర్ రద్దీ సెంటర్. ఈ రహదారి నుంచే ఉదయం సాయంత్రం స్కూల్ బస్సుల, విద్యార్దిని, విద్యార్థులు, రోజువారీ కూలీలు, చందర్లపాడు మండలానికి చెందిన అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాయంత్రం సమయంలో వైన్ షాప్‌ల ముందు భారీ రద్దీ కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు పెద్ద ఎత్తున నిలిచి పోతున్న ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ఇదిలా ఉంటే పట్టణ పరిధిలోని 6 వైన్ షాప్ లు సిండికేట్ గా మారి మండలం పరిధిలో బెల్ట్ షాపులకు అనుమతులు ఇచ్చి బెల్ట్ షాపుల నిర్వాహకులు నుంచి డిపాజిట్లు కింద భారీగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికైన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ లు నిర్వహిస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన ఆ వైన్ షాప్‌లను అక్కడి నుంచి దూర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

వైసిపి కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి-వత్సవాయి

రోడ్డు ప్రమాదంలో గాయాలైన వైసిపి కార్యకర్త పులగం కొండ పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు ,పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్త పులగం కొండ రోడ్డు ప్రమాదంలో గాయపడి నందిగామ ప్రభుత్వం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. జగ్గయ్య పేట నియోజకవర్గం ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు విషయాన్ని తెలుసుకోని వెళ్లి పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, జిల్లా ఉపాధ్యక్షులు ఏలూరి శివాజీ తదితరులు పరామర్శించారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నియోజకవర్గంలో జనసేన పార్టీ కి నామినేటెడ్ పదవులు ఇరు అధినేతల నిర్ణయం మేరకు గౌరవప్రదమైన స్థానాలు కేటాయించాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘూరామ్, శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య లకు గురువారం జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయబాను సూచనల మేరకు ఇరు పార్టీల అధినేతల తీసుకున్న నిర్ణయం మేరకు నియోజకవర్గంలో కేటాయిస్తున్న నామినేటెడ్ పదవులలో ఉమ్మడి పార్టీలు నిర్ణయించిన మేరకు స్థానికంగా ఉన్నటువంటి సొసైటీ, మార్కెట్ యార్డ్ కమిటీలు మరియు ఇతర నామినేటెడ్ పదవులను అధినేతలు నిర్ణయించిన ప్రకారంగా స్థానికంగా ఉన్న జనసేన పార్టీకి కూడా నామినేటెడ్ పదవులు కేటాయించాలని నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున ఇరువురు నాయకులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు షేక్ షౌకత్ అలీ, ఉమ్మడి కష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ కుమార్, నీటి సంఘం అధ్యక్షులు వై ఎన్ ఆర్ మాస్టర్, మండల ప్రధాన కార్యదర్శి పోట్లకాయల నాగయ్య, శైలజ, శిరీష, రామకోటయ్య, హరి, వినయ్, రాజు, అసిఫ్, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల విజేతలకు బహుమతులు

మొవ్వ మండలంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ రఘురాం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కనుమ రోజు మొవ్వ మండలం అవురిపూడి లో సంక్రాంతి ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు . ఈ పోటీలలో 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రంగవల్లులు, పరుగు పందెం, కుర్చీలాట, స్లో సైకిలింగ్. డాన్స్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఆటలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పెద్దలు, మండల రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ సిహెచ్ రఘురాం, సర్పంచ్ ఏనుగు రూబీ లక్ష్మీ, కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, ఐద్వా జిల్లా నాయకురాలు కీర్తి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీముల్లా, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మొవ్వమండల అధ్యక్షులు ఏనుగ శ్రీనివాసరావు (కొండ), గ్రామ కౌలు రైతు సంఘం నాయకులు జొన్నలగడ్డ భాస్కర్ రావు, జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, గ్రామ ప్రముఖులు విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని పెందురు గ్రామంలో మహిళా సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి కంతేటి గీతా మాధురి, రెండో బహుమతి కోడూరి సోనీ, మూడో బహుమతి ప్రత్తి వరలక్ష్మి, నాలుగో బహుమతి ప్రత్తి చైతన్యలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సెక్రెటరీ సభ్యురాలు పరుచూరి ధనశ్రీ మాట్లాడుతూ మహిళల ఐక్యంగా ఉండాలని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరావు, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, పొదిలి వెంకన్న పాల్గొన్నారు

బంటుమిల్లి మండలంలో బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఘనంగా మహోత్సవాలు

ప్రజాశక్తి- వీరులపాడు : వీరులపాడు మండలం జగన్నాథపురం గ్రామంలో ఉన్న నిత్య సహాయ మాత మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెవరెండ్ ఫాదర్ సుగుణ రావు దేవాలయంలో దివ్యబలి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బండి విజేపాల్ రెడ్డి, నాయకులు బాలస్వామి నరసింహారెడ్డి సొసైటీ అధ్యక్షులు జ్ఞానారెడ్డి, చిన్నపరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి కేడెట్లకు ట్రెక్కింగ్ శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు : ఎన్‌సిసి గుంటూరు గ్రూప్, 10 ఆంధ్ర గరల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి కేడెట్లు మొదటిసారిగా ట్రెక్కింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు గుంటూరు ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కర్నూల్ ఎస్.ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని క్యాడెట్స్ గురువారం వివిధ ప్రాంతాల నుండి శిబిరానికి వేదికైన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అఖిల భారత మహిళ ట్రెక్కింగ్-3 పేరుతో ఈనెల 16 నుండి 23 వరకు జరిగే ఈ శిబిరంలో కొండవీడు కొండ, ఫిరంగిపురం కొండ, కోటప్ప కొండ లను ఎన్‌సిసి కేడెట్లు ట్రెక్కింగ్ చేస్తారని పేర్కొన్నారు. పక్షుల కేంద్రముతో పాటు ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. ఆంధ్ర తెలంగాణాలోని 9 ఎన్‌సిసి గ్రూపులకు చెందిన సుమారుగా 600 మంది విద్యార్థులు ట్రెక్కింగ్ చేస్తారన్నారు.

ఉత్కంఠ భరితంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి : మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు ఐదవ రోజు గురువారం ఉత్కంఠభరితంగా కొనసాగాయి. మంగళగిరి వర్సెస్ పశ్చిమగోదావరి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమగోదావరి నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి గాను 199 పరుగులు చేసింది. 200 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన మంగళగిరి జట్టు 102 పరుగులకే ఆల్ అవుట్ అయి పరాజయం పాలైంది. 47 బంతుల్లో 87 పరుగులు చేసిన రక్షణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కైవసం చేసుకున్నారు. తూర్పుగోదావరి వర్సెస్ కృష్ణా జట్ల మధ్య మ్యాచ్ హోరాహోరీగా జరగగా మ్యాచ్ టై కావడంతో ఫలితాన్ని తేల్చేందుకు ఇరు జట్లతోనూ సూపర్ ఓవర్ వేయించారు. 3 పరుగుల తేడాతో కృష్ణాపై తూర్పుగోదావరి జట్టు విజయం సాధించింది. 33 బంతుల్లో 53 పరుగులు చేసిన జయంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను సాధించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇద్దరికీ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. ప్రీమియర్ లీగ్, సిజన్-3 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు కొమ్మారెడ్డి కిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు కాట్రగడ్డ మధు సుధన్ రావు, తతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును పల్నాటి నాగేశ్వరావు, అమ్మిరెడ్డి సాంబశివరావు సహకారంతో బహుమతులు ప్రదానం చేయనున్నారు.

రాజధానిలో బసవతారకం కేన్సర్ ఆస్పత్రి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతిలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరుకు సమీపంలో ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం 15 ఎకరాల భూమిని కేటాయించింది. ఫేజ్-1లో 300 పడకలతో ఆసుపత్రి నిర్మించాలని ప్రణాళికలు రూపొందించారు. ఆసుపత్రి నిర్మాణానికి 2019 ఫిబ్రవరిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఆసుపత్రి నిర్మాణం ఊసే లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, అమరావతి నిర్మాణానికి ప్రాధాన్యత నివ్వడంతో ఆసుపత్రి అంశం ముందుకొచ్చింది. ఎమ్మెల్యే, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ ఇటీవల ఆసుపత్రికి కేటాయించిన స్థలాన్ని సిఆర్‌డిఏ కమిషనర్ కాటంనేని భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. ఆ ప్రాంతంలో హెచ్ టి విద్యుత్ లైన్లు అడ్డుగా ఉండడంతో వాటిని తొలగించాలని సి ఆర్‌డిఏ అధికారులను కోరారు. హెచ్ టి లైన్లు తొలగిస్తే ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలు పెట్టేందుకు అవకాశం ఉంటుందని బాలకృష్ణ చెప్పడంతో సిఆర్‌డిఏ అధికారులు ట్రాన్స్‌కోకు లేఖ రాశారు. ఈ నేపధ్యంలో ఆసుపత్రికి కేటాయించిన స్థలంలో హెచ్ టి లైన్ ల తొలగింపు పనులు కొద్దిరోజుల క్రితం మొదలయ్యాయి. పశ్చిమ బంగా కు చెందిన కొంతమంది కార్మికులు పనిలో నిమగ్నమయ్యారు. లైన్ల తొలగింపు పూర్తయిన అనంతరం ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

తుళ్లూరులో హెచ్‌టి విద్యుత్ లైన్ల తొలగింపు పనులు

30న వర్సిటీ స్టాండింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించే స్టాండింగ్ కౌన్సిల్ టు అకడమిక్ సెనేట్ 166వ సమావేశాన్ని ఈనెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం గురువారం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. వర్సిటీలోని విభాగాలు, విభాగాధి పతులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు తోపాటు దూరవిద్య కేంద్రం వారు, వారి అజెండా నివేదికలను ఈనెల 20వ తేదీలోగా అకడమిక్ సెక్షన్ కు పంపాలని, ఆ తర్వాత అందిన అజెండా వివరాలను పరిగణలోకి తీసుకోవటం కుదరదన్నారు.

సీపీఎం అభిమాని కృష్ణ కన్నుమూత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని ఉండవల్లి గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరులు నల్ల గొర్ల కృష్ణ (74) గురువారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కృష్ణ మృతి వార్త తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, టి.బక్కిరెడ్డి, ఆర్.రాఘవయ్య, చాటగడ్డ సుందర్ రావు, టిడిపి తాడేపల్లి పట్టణ కార్యదర్శి వల్లభనేని వెంకట్రావు, టిడిపి నాయకులు తమ్మా శంకర్ రెడ్డి, గాదె వినయ్, కోటేశ్వరరావు, రామారావు తదితరులు మృతదేహాన్ని సందర్శించి, నివాళు లర్పించారు.

గొర్ల కృష్ణ (ఫైల్)

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి - అమరావతి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అమరావతిలో రాష్ట్ర నలుమూలల నుంచి నిత్యం వచ్చే భక్తుల సౌకర్యార్థం శాంతిభద్రతలను నిరంతర పర్యవేక్షించనున్నట్లు సీఐ అచ్చయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అమరావతి ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.

ఏపీసీ కార్మికులకు అండగా పోరాటం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : న్యాయబద్ధంగా తమకు రావాల్సిన నష్టపరిహారం కోసం పోరాటం చేస్తున్న ఏపీసీ కార్మికుల సమస్యను సామరస్యంగా పరిష్కరించకుంటే.. పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని సీపీఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఏపీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి, మాట్లాడారు. కార్మికులకు సీపీఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం ఐక్య పోరాటాలే మార్గమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీసీ కార్మికులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీని అనుభవించిన యాజమాన్యం.. వారికి నష్టపరిహారాన్ని ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ, కార్మిక కుటుంబాలను ఇబ్బందులు పాల్జేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షల్లో ఎస్‌కే ఇమాంబి, ధనమ్మ, బూదెమ్మ, ఎస్.శాంతమ్మ, యు.రమణ, తదితరులు కూర్చున్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం సంతోషకరంగా ఆహ్లాద కరమైన వాతావరణంలో ఘనంగా జరిగింది. గడిచిన 25 సంవత్సరాలలో ఇది మూడోసారి కావడంతో అలనాటి సంఘటనలు పంచుకుంటూ ఆనందంగా సాయంత్రం వరకు గడిపారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు నాగేంద్ర ఫణి, లుక్క శ్రీనివాసరావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ధర్మశీల పాల్గొన్నారు.

గోశాలకు ఫ్యాను బహూకరణ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఎన్ఎస్ఆర్ చారిటబుల్

సొసైటీ స్థాపనకు స్ఫూర్తి ప్రదాత నందిరాజు శ్రీహరిరావు 78వ జయంతి పురస్కరించుకుని వారి కుమారులు ట్రస్ట్ అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు, ట్రెజరర్ నందిరాజు రాజ హనుమంతరావు వేదాద్రి గోశాలకు ఫ్యానును గోశాల నిర్వాహకులు చక్రపాణికి గురువారం అందజేశారు. కుటుబ సభ్యులు శ్రీహరి రావు ని స్మరించుకుని వారికి స్మత్యాంజలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనుమలు నందిరాజు సాయిమణి, జబర్దస్త్ నేహాంత్, మనవరాలు మేఘన పాల్గొన్నారు.

22న సామ్‌సంగ్ మొబైల్ ఎఐ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ మొబైల్ ఏఐ ఈ నెల 22న సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ శాన్ జోస్‌లో ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంస్థ రీజినల్ ఇంఛార్జి ఓ.ప్రతాప్ తెలిపారు. ఎంజి రోడ్డులోని శామ్‌సంగ్ స్టోర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. మొబైల్ ఏఐలో కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తున్న ఈ కార్యక్రమం సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ న్యూస్‌రూమ్ ఇండియా, సామ్‌సంగ్ యూట్యూబ్ ఛానెల్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 నుండి ప్రత్యక్ష ప్రసారం ఉంటుందన్నారు. ఫోన్‌కు సంబంధించి ఇప్పటికే మంచి స్పందన లభిస్తుందని అన్నారు. వినియోగదారుల కోసం ప్రతి ఏటా కొత్త ఉత్పత్తులను తీసుకువస్తున్నామని అన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి: విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచాలని వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో సంక్రాంతి సందర్భంగా జనవరి 11 నుంచి 15 వరకు పోలీసు వారి ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. అల్తాఫ్ టీం డబ్బాకుపల్లి టీంపై విజయం సాధించి ప్రథమ బహుమతి గెలుపొందింది. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్సై ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు.

ఎంపిని కలిసిన క్రికెటర్ నితీష్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను విశాఖకు చెందిన టీమ్ ఇండియా క్రికెటర్ కె.నితీష్ కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని కేశినేని శివనాథ్ నివాసంలో ఆయన్ను నితీష్ కుమార్ రెడ్డి గురువారం కలవటం జరిగింది. ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తో పాటు ఏసీఏ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఎంపిలు ఇద్దరు నితీష్ కుమార్ రెడ్డిని శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియాలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ విశేషాలను పంచుకున్నారు. నితీష్ కుమార్ రెడ్డి ప్రతిభను చిన్నతనంలోనే గుర్తించి క్రికెట్‌లో ప్రోత్సహించినందుకు నితీష్ కుమార్‌రెడ్డి తండ్రి కె.ముత్యాలరెడ్డిని ఎంపిలు ప్రశంసించారు. తన తొలి టెస్ట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ సాధించి రికార్డ్ క్రియేట్ చేసిన నితీష్ కుమార్ రెడ్డి కి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఎపిలోనే కాకుండా దేశవ్యాప్తంగా క్రికెట్‌లో రాణించాలనుకునే ఎంతో మంది క్రీడాకారులకు నితీష్ కుమార్ రెడ్డి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తన

క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డిని అభినందిస్తున్న ఎంపి చిన్ని

ఆటతీరును కొనియాడిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ కు నితీష్ కుమార్ రెడ్డి కతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఏసీఏ తరుపున మరింత మంది క్రికెటర్స్ ఇండియన్ క్రికెట్ టీమ్ , ఐపీఎల్ లో ఆడేందుకు ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ ఎంతగానో కషి చేస్తున్నారన్నారు. యంగ్ క్రికెటర్స్ కి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామప్రశాంత్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్, ఏసీఏ కౌన్సిలర్ విష్ణుతేజ్, కె.ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.

కెఎల్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికై జాతీయ స్థాయిలో నిర్వహించిన మొదటి విడత ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలను యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారధివర్మ గురువారం విడుదల చేశారు. విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆన్‌లైన్ ద్వారా ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో జాతీయ స్థాయిలో నిర్వహించిన మొదటి విడత పరీక్షలో లక్ష మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఇందులో 80 శాతం మంది విద్యార్థులు అర్హత పొందారని పేర్కొన్నారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని, అలాగే విద్యార్థులకు కూడా నేరుగా పంపిస్తామని చెప్పారు. కె ఎల్ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకులు, ఇంటర్ మార్కుల ఆధారంగా విద్యార్థులకు స్కాలర్‌షిప్ ద్వారా ఫీజులో మినహాయింపు ఇస్తామని చెప్పారు. ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే మెరిట్ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్స్ ఎంతగానో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. రెండవ విడత ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 7 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించిన విధంగానే డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, సైన్స్ కోర్సుల అడ్మిషన్స్ కోసం కూడా జాతీయ స్థాయిలో మెరిట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ఇంజనీరింగ్ మొదటి విడత ప్రవేశ పరీక్షలో మెరుగైన ర్యాంకు పొందలేని విద్యార్థులు రెండవ విడత నిర్వహించే ప్రవేశ పరీక్ష రాసుకోవచ్చని చెప్పారు. కన్వీనర్ డాక్టర్ రామకష్ణ పాల్గొన్నారు. ప్రవేశ పరీక్షల ఫలితాలు, పూర్తి వివరాలు www.kluniversity.in ద్వారా కానీ 9648229999 నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

ప్రజాశక్తి-మైలవరం: రైతులకు పగటిపూట తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా రైతులకు పగటిపూట తొమ్మిది గంటలు ఇస్తున్నారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 9 గంటల నుంచి 8 గంటల వరకు తగ్గించారని ప్రస్తుతం ఏడు గంటలు ఇస్తున్నారని, దీంతో కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. గత రెండు రోజుల నుంచి ఏడు గంటలే కరెంటు ఇవ్వటంతో పంటలకు సక్రమంగా నీరు అందక రైతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సకాలంలో పంటలకు సరిపడా నీటి తడులు ఇవ్వక పోవడంతో పంటలు ఎండిపోయే అవకాశం ఉందని అన్నారు. ఎప్పటిలాగే తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్తును పగటిపూట అందించాలని డిమాండ్ చేశారు.

ప్రమాదకరంగా ఉన్న వైర్లను తొలగించండి

ప్రజాశక్తి-విజయవాడ: నగర పరిధిలో ఎక్కడైనా వేలాడుతూ ఉన్న కేబుల్, ఇంటర్నెట్, ఇతర వైర్లు, ప్రజల భద్రతకు ప్రమాదకరంగా ఉంటే వాటిని వెంటనే తొలగించాలని ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ అన్నారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. అవసరంలేని, వాడని వైర్లను క్రమబద్ధీకరించి, ఒక వారం రోజుల్లోగా తొలగించాలని ఆదేశించారు. ఈ నిబంధన అమలు చేయకపోతే, వారం తర్వాత నగరపాలక సంస్థ అధికారులు స్వయంగా రంగంలోకి దిగి, తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు. పౌరులు, కేబుల్ ఆపరేటర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి విఎంసికి సహకరించాలని కోరారు.

28 వరకు ఇళ్ల రిజిస్ట్రేషన్

- రెండు సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఏర్పాటు
- ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి-విజయవాడ: ఇళ్ల రిజిస్ట్రేషన్ల కోసం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా రెండు సబ్ రిజిస్ట్రర్ ఆఫీసులను ఏర్పాటు, సదరు లబ్దిదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని నగర ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ అన్నారు. పాయకాపురం కాలనీస్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాల్లో ఇంకా వెయ్యి బి-ఫామ్ పట్టాల రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, వాటి ప్రక్రియను నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని నూతన భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు సబ్ రిజిస్టర్ ఆఫీస్ లను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...గడిచిన 10 సంవత్సరాలుగా యజమానులుగా ఉంటున్న వారికి గజం 100 రూపాయలకు రిజిస్ట్రేషన్ చేయుటకు జనవరి 28 చివరి తేదీ అని అన్నారు. ఆసక్తి గల ప్లాట్ ఓనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్లో రెండు సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లు ఏర్పాటు చేశామన్నారు.ఈ నెల 16 నుండి 28వ తేదీ వరుకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. సదరు లబ్దిదారులు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. . ఎవరైతే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అనుకుంటున్నారో, వారు వారితోపాటు ఇంటి పట్టా, లింక్ డాక్యుమెంట్స్, యజమాని ఆధార్ కార్డ్, ఇంటి పన్ను రసీదు, ఇద్దరు సాక్షులు వారి ఆధార్ కార్డులతో ఇంటి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించరూ..!

ప్రజాశక్తి-మైలవరం

మైలవరంలోని ఒకటో వార్డులో నివాసం ఉంటున్న ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వార్డులో పలుచోట్ల హ్యాండ్ పంపులు ఉన్నప్పటికీ ఆ పంపులో నుండి వచ్చే నీరు ఉప్పునీరు కావడంతో తాగలేక, వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి తాగునీటి ఇబ్బందులు తీర్చాలని పంచాయతీ అధికారుల దష్టికి తీసుకువెళ్లామని దీంతో స్పందించిన అధికారులు ఒకటో వార్డ్ లోని పంచాయతీ స్థలంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పంచాయతీలోతీర్మానం చేసి ఎస్టిమేషన్ వర్క్ ఆర్డర్ ముగ్గు కూడా పోశారు. కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సందంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం జరగలేదు. రానున్నది వేసవి కాలం కావడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ స్థలంలో మూడేళ్ల క్రితం వాటర్ డాక్టర్ నిర్మాణం కోసం శ్రీకారం చుట్టారో ఆ స్థలాన్ని ఇటీవల కొంత మంది అక్రమార్కులు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలం కబ్జాకు గురికాకుండా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి తాగునీటి ఇబ్బందులు తీర్చాలని ఒకటో వార్డు ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణకు గురవుతున్న ఒకటో వార్డులోని ప్రభుత్వ స్థలం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.